Regd. No.
H NL. 18
సంపుటి: 56
సంచిక: 5

# జమీన్ రైతు

1-2-85
శుక్రవారం
10 పేజీలు
75 పైసలు.

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

# 'తెలుగుదేశీ'యుల గుండెలలో రైళ్లు!

తెలుగుదేశంపార్టీ మాజీ శాసన సభ్యులలో మూడింట రెండు వంతుల మందికి వచ్చే శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయడానికి టిక్కెట్లు లభించకపోయే అవకాశాలున్నాయి, శాసనసభ్యులంతే కాదు

**హైదరాబాదు లేఖ**

కొందరు మంత్రులకుకూడా ఎన్. టి. రామారావు టిక్కెట్లను నిరాకరిస్తే ఆశ్చర్యపోవలసినపనిలేదు. మాజీ శాసనసభ్యులలో సుమారు 40 శాతం సభ్యులకు మించి టిక్కెట్లు ఇచ్చి మిగతా టిక్కెట్లు వచ్చేంటిని కొత్తవారికే ఇవ్వడానికి రామారావు నిర్ణయించుకున్నారని తెలుస్తున్నది. ఈ నిర్ణయం తె. దే. మాజీ శాసనసభ్యుల గుండెలలో రైళ్ళను పరుగెత్తిస్తున్నది. గత ఆగస్టులో రామారావు ప్రభుత్వాన్ని రద్దుచేసినప్పుడు వీరందరూ రామారావును సమర్థించి ఆయన వెంట ఢిల్లీ, కర్ణాటక రాష్ట్రాలు తిరిగారు. రామారావుకు తిరుగులేని విధంగా మద్దతు పలికటమే ఆయనకు పునః అధికారం ఇప్పించడానికి దోహదం చేశారు. తన వెంట విశ్వాసపాత్రులుగా నిలిచి చరిత్రను సృష్టించేందుకు ఆ శాసనసభ్యులను ముఖ్యమంత్రి లాల్‌బహదూర్ స్టేడియంలో సన్మానంచేసి యోగ్యతాపత్రాలనుకూడా ప్రదానంచేశారు. అయితే ఏరుదాటేవరకు ఓడ మల్లన్న దాటిన తర్వాత బోడిమల్లన్న అనేవిధంగా రామారావు చాలామంది శాసనసభ్యులకు ఎగనామం పెడుతున్నారని శాసనసభ్యులు వాపోతున్నారు.

ఈ శాసనసభ్యులకు టిక్కెట్లు ఇవ్వకపోవడానికి ముఖ్యమంత్రి అనేక కారణాలను చూపిస్తున్నారని అంటున్నారు. చాలామంది శాసనసభ్యులు మ్యాత్రిగా జనవర్గంలో చేరని నాదెండ్ల వర్గంలో మొదట సంతకాలు చేశారని ఒక కారణంగాగా, తిరిగి పదవిలోకి వచ్చిన తర్వాత పదవులకోసం బ్లాక్ మెయిల్ చేశారనేది మరొక కారణంగా చెబుతున్నారు. తమ పార్టీవారు వచ్చగట్టి అంటున్నారని ముఖ్యమంత్రి చేసిన విమర్శను తిప్పికొట్టి పదవికి రాజీనామా వసర్చించిన ముద్రగడ పద్మనాభంకు టిక్కెట్టు రాదని చెబుతున్నారు. ఆదేవిధంగా స్వంత వ్యక్తిత్వం ప్రదర్శించినవారెవరూ తిరిగి టిక్కెట్టుపొందక పోవచ్చు. వసంత నాగేశ్వరరావు అంతెం ప్రభాకరరావులతోపాటు మరికొందరు మంత్రులకు టిక్కెట్లు లభించవని అంటున్నారు. బెదిరించి మంత్రిపదవులు తీసుకున్నారని అందువల్ల వీరికి టిక్కెట్లు ఇవ్వరని ముఖ్యమంత్రి అంతరంగికులు చెబుతున్నారు. రామారావు ఆలోచనలు తెలుసుకొంటున్న మాజీ శాసనసభ్యులు, మంత్రుల గుండెలు బేజారైపోతున్నాయి. వీరిలో చాలామంది టిక్కెట్లసంగతి అడిగితే పరిశీలిస్తాం, స్క్రూటినీ చేస్తాం అని ముఖ్యమంత్రి జవాబిస్తారట. రామారావు స్వభావాన్ని గుర్తించకుండా భ్రమలకలోనై భాస్కరరావుకు దెబ్బ తీసినందుకు చాలామంది బాధపడుతున్నారు. టిక్కెట్లు పొందకపోతే యోగ్యతాపత్రాలను ప్రదర్శించి చూపించి రామారావు తమకు చేసిన మోసాన్ని వివరించి తె. దే. అభ్యర్థుల ఓటమికి కృషిచేస్తామని మరికొందరంటున్నారు.

మరొక ముఖ్యమైన విషయమేమిటంటే పార్టీటిక్కెట్ల పంపిణీలో 'ఈనాడు' అధిపతి రామోజీరావు తె. దే. ప్రధాన కార్యదర్శి పి. ఉపేంద్రలను ముఖ్యమంత్రి దూరంగా వుంచుతున్నట్లు తెలిసింది. నాదెండ్ల భాస్కరరావు ఉదంతం భవిష్యత్తులో మళ్ళీ పునరావృతంకాకుండా తె. దే. లో కేవలం తనవర్గం మాత్రం ఉండేట్లు చూడడానికే ముఖ్యమంత్రి ఖచ్చితంగా చేస్తున్నారని అంటున్నారు. అందువల్లనే రామోజీరావుకు ముఖ్య

—కొసన 10 వ పేజీలో

**మాజీ శాసనసభ్యుల్లో మూడింట రెండు వంతుల మందికి టిక్కెట్లు ఇవ్వరట! మంత్రులలో కూడా చాలామందికి సున్నా! ఎన్. టి. ఆర్. ఏరుదాటి తెప్ప తగలేస్తున్నాడు! రామోజీరావు ఉపేంద్రలనుకూడా దూరంగా పెట్టాడు!**

## మీరు కిర్లోస్కర్ ట్రాక్టర్ యజమానులైతే ఈప్రకటన చదివితీరాల్సిందే



ట్రాక్టర్లలో మేటిదైన
కిర్లోస్కర్ ట్రాక్టర్
మీది కావడమే
మీకొక గర్వకారణం
ఇప్పుడు మీరు
కేవలం యజమానికాదు
కిర్లోస్కర్ కుటుంబంలో
సభ్యులు కాబోతున్నారు!
అన్ని కంపెనీలవలె ట్రాక్టర్ అమ్మగానే
బాధ్యత తీరినట్లు భావించే కంపెనీకాదు
కిర్లోస్కర్

అందుకే, ట్రాక్టర్ కొని ఎన్నేళ్ళయినా.
దాని బాగోగులు. మంచిచెడ్డలు
ఎప్పటికప్పుడు విచారించే పథకం
ప్రవేశపెట్టింది ఈ పథకంప్రకారం
మీరు ఎప్పుడు కిర్లోస్కర్ ట్రాక్టరు
కొన్నాసరే, దానికి సర్వీసు, రిపేర్లు
ఉచితంగా కంపెనీ శిక్షణ పొందిన వారిచే
చేయిస్తాం. అదీ మీ గ్రామంలోనే!
ఈ ప్రక్కన తేదీలు చూడండి
ఆరోజు ఆ గ్రామానికి రండి.

**మా ఉచిత సేవలు అందుకోండి!**

- ఉచిత సర్వీసు వివరాలు -

| | | | |
|---|---|---|---|
| 6-2-85, 7-2-85 | ఆత్మకూరు | 11-2-85 | ఊటుకూరు |
| 8-2-85 | నెల్లూరు | 12-2-85 | పొదలకూరు |
| 9-2-85, 10-2-85 | కోట, వాకాడు | | |

— ఆథరైజ్డ్ డీలర్స్ —

**శ్రీ శ్రీనివాస ఏజెన్సీస్**

సుబేదారుపేట, నెల్లూరు 524 001.

Kirloskar ®

నిరుడు జిల్లాలో రోడ్డు ప్రమాదాల్లో చావుల సంఖ్య 75 అట

# ట్రాఫిక్ విచ్చలవిడిని ఈ పోలీసా అదుపుచేసేది?

"ట్రాఫిక్ భద్రతావారోత్సవాలం"టూ ('భద్రత'ను మన శకకరాలవారు ఎట్లా భరిష్ఠ వర్ణించారో చూశారా?) టౌనులో అక్కడక్కడా బ్యానర్లు కట్టి, వారం రోజులపాటు పోలీసువారు కొత్త హడావుడి ఆర్భాటం చేశారిటీవలం. వరదు వారోత్సవ ఉత్సవాలలోనే సర్కిల్ ఇన్స్పెక్టరుగారు ఒకానొక పాదయాత్రా వారిమీద తన కీరదాలం ప్రదర్శించి, పోష్టిండర్ పార్టీయత్నం, అది టౌన్లో అంతులేని సంచలనం. కోర్టు క్రిక్కిరలు కలిందదం; కనుక ఆ అధికారిమీద చర్య తీసుకోవాలని డి.వై.ఎస్.పి. గారిచ్చిన హామీతో చల్లబడటం. ఇదంతా వేరేకథనుకోండి అది అటుంచి.

ఇదీ సింహపురి

అసలీ ట్రాఫిక్ భద్రతా వారోత్సవాలు, వాటి కథా కమామీషు గూర్చి మచ్చటించుకుందాం. ఆ వారంలో జూలా బిగించి రోడ్డు. అంతే ఇటు మద్రాసు బస్టాండు మలుపు అటు ఆత్మకూరు బస్టాండుదాకా. ఆరుగంటల కి పోలీసు కానిస్టేబిల్ వింబడి, వస్తే రోజు వాహనాలను ఓరగాడ చూసేద ; అడపాదడపా టిక్కెటు. సైకిల్లు ... దశాం, చక్రాలకు గాలి తీసే ...

—కొరవ 8 పేజీలో


## పార్లమెంట్ ఎన్నికలలో కావలి నియోజకవర్గం ఓట్లు

[నెల్లూరు పార్లమెంటు స్థానానికి సంబంధించిన ఓటింగ్ వివరాలను ఇవ్వాం. ఈవారం ఒంగోలు నియోజకవర్గానికి చెందిన కావలి అసెంబ్లీ విభాగపు ఓటింగ్ వివరాలు యిస్తున్నాం -సం]


| బూత్ నెం | | కాం. | తె.దే. |
|---|---|---|---|
| 1 | పెలిగండ్ల | 91 | 147 |
| 2 | ,, | 141 | 140 |
| 3 | మద్రిగుంట | 261 | 137 |
| 4 | కొండాపురం | 176 | 216 |
| 5 | ,, | 206 | 226 |
| 6 | తూడుపుపాళెం | 246 | 290 |
| 7 | రేడమాల | 363 | 175 |
| 8 | పార్లపల్లి | 145 | 273 |
| 9 | పాయుపేట | 190 | 212 |
| 10 | ,, | 306 | 187 |
| 11 | ,, | 288 | 368 |
| 12 | పెల్లటూరిపాళెం | 308 | 272 |
| 13 | తీమవరాప్పాడు | 165 | 313 |
| 14 | కొమ్మి | 221 | 288 |
| 15 | ,, | 241 | 289 |
| 16 | రామానుజపురం | 217 | 273 |
| 17 | సత్యవోలు | 301 | 198 |
| 18 | తూర్పుదూబగుంట | 257 | 108 |
| 19 | గామగపెంట | 226 | 122 |
| 20 | ఆముదూర్తిపురం | 109 | 168 |
| 21 | తూర్పుబంగారపల్లి | 208 | 185 |
| 22 | చింతలదేవి | 96 | 518 |
| 23 | కొత్తతిప్పలూరు | 64 | 306 |
| 24 | తెల్లపాడు | 106 | 165 |
| 25 | ,, | 145 | 215 |
| 26 | ఓవఅన్నలూరు | 262 | 252 |
| 27 | ఎపిరాపి | 62 | 280 |
| 28 | ఇరుములదిన్నె పాడు | 287 | 255 |
| 29 | క్రిష్ణారెడ్డిపాళెం | 165 | 126 |
| 30 | ,, | 207 | 124 |
| 31 | గంగిరెడ్డిపాళెం | 250 | 165 |
| 32 | ,, | 289 | 285 |
| 33 | వీకవ్నకొల్లు | 219 | 250 |
| 34 | నాగసముద్రం | 208 | 125 |
| 35 | ,, | 204 | 78 |
| 36 | కలిగిరి | 383 | 328 |
| 37 | ,, | 363 | 307 |
| 38 | ,, | 283 | 144 |
| 39 | కాట్రాయపాడు | 493 | 137 |
| 40 | జిర్రావారిపాళెం | 158 | 156 |
| 41 | పెదకొండూరు | 310 | 392 |
| 42 | పోలంపాడు | 167 | 272 |
| 43 | సిద్ధనకొండూరు | 192 | 375 |
| 44 | ,, | 112 | 393 |
| 45 | లక్ష్మీపురం | 317 | 305 |
| 46 | వద్రికోట | 322 | 50 |
| 47 | అనంతపురం | 415 | 133 |
| 48 | గుడ్లదొన | 260 | 234 |
| 49 | తూడిపూడు | 455 | 88 |
| 50 | దుండిగం | 192 | 383 |
| 51 | మనతోలపాడు | 161 | 194 |
| 52 | రంగసముద్రం | 205 | 174 |
| 53 | బోదిగుడిపాడు | 208 | 358 |
| 54 | కాట్రాయపాడు | 235 | 319 |
| 55 | లింగాలపాడు | 185 | 284 |
| 56 | చిన్నక్రాక | 487 | 225 |
| 57 | వేములపాడు | 212 | 62 |
| 58 | ఇమ్మడకొండూరు | 300 | 236 |
| 59 | అన్నవరం | 237 | 171 |
| 60 | ,, | 228 | 138 |
| 61 | ,, | 379 | 115 |
| 62 | తిమ్మసముద్రం | 357 | 309 |
| 63 | చింతలపాళెం | 205 | 366 |
| 64 | గట్టుపల్లి | 296 | 215 |
| 65 | ,, | 301 | 209 |
| 66 | రామవరప్పాడు | 214 | 241 |
| 67 | చౌతవరం | 301 | 224 |
| 68 | జలదంకి | 315 | 328 |
| 69 | ,, | 327 | 283 |
| 70 | ,, | 235 | 221 |
| 71 | ,, | 368 | 237 |
| 72 | లింగరాజు అగ్రహారం | 377 | 145 |
| 73 | జలదంకి | 311 | 260 |
| 74 | బ్రాహ్మణక్రాక | 265 | 262 |
| 75 | ,, | 256 | 280 |
| 76 | ,, | 282 | 118 |

—కొరవ 8వ పేజీలో

National నిప్పో స్పెషల్




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చిలైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.



National నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

# ఇదీ సింహపురి

( 4వ పేజి తరువాత)


తంకు యధావిధిగా జరిగిపోతుంటాయి, కాక పోతే, అక్కడక్కడా రోడ్డుమీద ఏదేవో గీంచగీసి, తగురంగుల 'కోన్స్' పెట్టి, పనికిరానివేవ చేశామనిపించారు. అలా ఏవేవో చేసినా ఆనవిల్లలు వాటిని చేయడానికి, ఎలా పని చేస్తే బాగా వుంటుందో, ఎవరి దగ్గరా శాస్త్రీయ ప్రణాళిక లేదని అర్థమవుతోంది.

ఏమాటకామాటే చెప్పుకుంటే ఈ 'బ్రాక్'వల్ల ఆ వారంలో అలా కాస్త ట్రాఫిక్ క్రమంగా నడిచిందనే చెప్పాలి. ఒకే రోడ్డుమీద స్టాండ్ చూపుతున్నా, బాధచేయకుండా సైకిళ్ళు, రిక్షాలు దాటిపోవడం. పోలీసులు ఏదో విషయమై క్రియగా చేశామనడమే గానీ, అతిక్రమించినవార్ని పట్టి చలానాలు రాయకపోవడం. ఇప్పుడు మళ్ళీ మామూలుగానే జరిగాయనుకోండి.

ఒకే అక్కడ ప్రశ్న మిగులుతోంది, నెల వారోత్సవాలు జరిపే ఈ పోలీసులు ఈ ట్రాఫిక్ కారణంగా ఎంతవరకు సాధించగలరన్నది. లోగడ ట్రాఫిక్ అవసరాలకు తగిన అవకాశాలు లేవు. ఏ రెండేళ్ళకింటో ఏమో కానీ అసలు ఈ నిబంధనలు అమలుపర్చడానికి కావలసిన సిబ్బంది ఉన్నారా అన్నది ప్రశ్న. ట్రాఫిక్ పోలీసు అత్యంత అవసరం ఎంత కాదనుకున్నా, పౌరసహకారం అవసరం కూడా అంత కావాలి. ట్రాఫిక్ ఎలిమెంట్ అన్నదే ఎక్కడో పోయింది. ఇతరులకు కాకపోయినా కనీసం వాళ్ళ ప్రాణాలు కాపాడుకోవాలన్న ధ్యాస కూడా లేకుండా ట్రాఫిక్ కంట్రోలు తప్ప మిగతా అన్నీ చేయడంలో పూర్తిగా నిమగ్నమై పోయుంటారు.

ఒక పౌర మహాశయులు వంగ తంటాలా ఏమి చెప్పగలరు! ప్రజలు రోడ్డుకు వ్యక్తిగతపార్కులా, వ్యక్తిగత పాకెట్లను ట్రిక్ సాయిలా నూపడగం వీరుడు మనపౌరులు. కాని సైకిల్ మీద సిగ్నల్ ను 'జగో' రోడేవి. అసలు కక్కుర్తి కాకా సైకిల్ ఆసేనాడు వున్నా తన్ని వృద్ధురాలి బెదిరించడం ముఖ్యమైన విధుల్ని నిర్వహించడంలో మనకు మనమే పాటించని వ్యవస్థలల్లో తప్పంతా పోలీసులదే అనడమూ సమంజసం కాదుమరి.

అత్మకూరు బస్టాండువద్ద ఒక పోలీస్ సహాయ కేంద్రము ప్రారంభించారు. మొన్న 24వ తేదీ గుంటూరు రేంజి డి.ఐ.జి. శ్రీ రామస్వామి చేత ప్రారంభించారు ...



## డాక్టర్ సి. రాధాకృష్ణ

Ortho Dentist-Bangalore

ప్రతినెలా నెల్లూరు వస్తున్నారు.

వంకరగా వున్న పళ్ళను సరిచేసే నిపుణులైన దంతవైద్యుడు-బెంగుళూరుకు చెందిన డాక్టర్ సి. రాధాకృష్ణ ప్రతినెల రెండవ శని, ఆదివారాలలో నెల్లూరులో రోగులను చూసెదరు.

ఫిబ్రవరి నెల 9, 10 తేదులలో వస్తారు

వీరి దంతవైద్యం పొందగోరువారు ఈ క్రిందివారిని కలుసుకోవచ్చును.

## డా. జి. కొండారెడ్డి

దంతవైద్యులు (డాక్టర్ రామచంద్రారెడ్డి ఆసుపత్రి ఎదురుగా)

నెల్లూరు. ఫోన్: 5275


Advance Booking

SONY®



COLOUR AND BLACK & WHITE

SALES & SERVICE

SAI NATHAN & COMPANY

NELLORE PHONE 5078 4212


మొత్తం 258 ప్రమాదాలు జరిగాయి! 18 మంది మరణించారని చెప్పారు. జిల్లాలో 'ప్రమాదకరమైన ప్రాంతాలు' ను ఒకపట్టి చేశారు. అదివింటుంటే 'కలకంగం కావిపోటు దూరంపుంటా పెదకిర గొలకలు' అన్న శ్రీశ్రీ గీతం గుర్తొస్తుంది. ... అలా కావలి మండలం జాతీయ రహదారిపై వున్న గ్రామాలన్నీ ప్రమాదాల కొలనాలమైనవేనట. ... ఈ ప్రాంతాల్లో పోలీసు పేయింట్లతో చూస్తుందని ఆయనన్నారు. ...

అవేమీ జరక్కుండా మొక్కుబడిగా కుప్పట్టి ఇలా ట్రాఫిక్ వారోత్సవాలు జరపడమంటే, ఉత్తచేతితో మూరవేసినట్లే.

## చిత్ర సమీక్ష

(7 వ పేజి తరువాత)

తుంది. యువతీయువకులు, దేశాన్ని దోచుకునే యీ దొంగలను ఎదుర్కోవటం జరగుతుంది. ... అన్యాయానికి పోరాడినట్టుంది, న్యాయస్థానం న్యాయాన్ని ఇంతిచేస్తుంది. ...

అవినీతిని ఆరాధించే ఒక పోలీసు సబ్ఇన్ స్పెక్టర్ ఒక యువకుడి చేత దొంగతనాలు చెయ్యించి భాగం పంచుకుంటూ ఉంటాడు. ...

స్థానిక ఎం. ఎల్. ఏ. కంట్రాక్టర్లు, సిమెంటు వ్యాపారస్థులు ... నక్కవినయంతో, నటించే సబ్ఇన్ స్పెక్టర్ ...

వ్యాయస్థానాన్ని సర్వశక్తి అనుకుంటున్న ... అవకాశం, ... దేశం నలుగు చెరగులా విస్తరించి వున్న స్వార్థపరుల కిరాతకం ... చెన్నై ... మారుతుంది. ... అంతే ముగింపు చెప్పగలిగే కథ చేతిలో ఉంటేనే ... కథ.

తన భార్యకైర్యంలో పౌరతిని పరుచుకున్న ... సామాన్యునికి అవేదన ఎలా అర్థమవుతుందో ...

స్వాతంత్ర్య పోరాటంలో గాంధీగారి శిష్యుడుగావున్న వెంకయ్య (ప్. ఎల్. నారాయణ) అనే వృద్ధుని పాత్రను సమయోచితంగా సక్రమంగా వుపయోగించుకున్నారు దర్శకుడు. ఈ పాత్రమ గాంధీ మహాత్ముని గెటప్ లో తయారు చేశారు. ... ఇలా చెప్పుకపోతే చాలావుంది.

దర్శకుడు, కృష్ణ ప్రతిపాత్రను సహజంగా తీర్చాడు. ప్రతి అంశాన్ని తనంగా జూర్చాడు, ప్రతి సన్నివేశంలో ...

మీదినారా.' నే టి భారతం' చిత్రం కళ్ళ యీ చిత్రం కృష్ణ ప్రతిభకు ... ...

ఈ చిత్రంలో "నేటి భారతం" లో ... "దేశంలో దొంగలు పడ్డారు" ... "సుకేశు", ... విజయశాంతి, ఏ. ఎల్. నారాయణ ... గెటప్ ...

మాటలనారాయ మాటలు సునిశితంగాను ...

## సినిమా

(7 వ పేజి తరువాత)

కానవసర ఎన్నికలలో అభ్యర్థం విషయం చర్చించారని ఒక పత్రిక కథనం. వీరిలో రాజా అభ్యర్థి అవుతారా అనే సందేహం ఉంది. ... ఎన్నికల ప్రచారంలో సినీజనం బాగానే దిగవచ్చు-అటు కాంగ్రెస్ కు, ఇటు తెలుగుదేశంపార్టీకి కూడా!

— —

## శ్రీ జనార్ధనస్వామి దేవాలయము - మేవకూరు

## టెండరు నోటీసు

నెల్లూరు జిల్లా, నాయుడుపేట తాలూకా, మేవకూరు గ్రామములో వేంచేసియున్న శ్రీ జనార్ధనస్వామి దేవాలయమునకు చెందిన దిగువ తెలిపిన సమరు చేయుటకుగాను శిల్ప కంట్రాక్టర్లనుండి టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు ఫారములు 18-2-85 తేదిలోగా పై దేవస్థానము మేనేజింగ్ ట్రస్టీగారినుండి టెండరు ఫారముల ఖరీదు చెల్లించి పొందవచ్చును. అట్టి టెండర్లు 20-2-85 తేదిలోగా పూర్తిచేసి దేవస్థానము మేనేజింగ్ ట్రస్టీగారికి అందవలయును. వచ్చిన టెండర్లను 22-2-85 తేదిన సాయంత్రం 4.00 గంటలకు అసిస్టెంటు కమీషనరు, దేవాదాయ ధర్మాదాయశాఖ నెల్లూరు వారిచే వారి కార్యాలయమునందు తెరవబడును. ధరావత్తు సొమ్మును ఆంధ్రాబ్యాంకు, మేవకూరు బ్రాంచి పై దేవస్థానము పేరుతో చెల్లించవలెను. D. D. తీసుకొని టెండరు ఫారములకు జతపరచవలెను.

| పని వివరము | ఎస్టిమేటు విలువ | ధరావత్తు | పనికాలము | టెండరు ఫారంఖరీదు |
|---|---|---|---|---|
| శ్రీ జనార్ధనస్వామి దేవాలయపు పునర్నిర్మాణము. | రు,88806/- | రు,1480/- | 6 నెలలు | రు. 20/- |

బత్తిని కోటయ్య, మేనేజింగ్ ట్రస్టీ.

# తెలుగుదేశం టికెట్లు

(2 వ పేజీ తరువాయి)

దట ఆర మిగిలిన ఎనిమిదిమందిలో చంద్రశేఖరరెడ్డికి అవకాశం లేకపోవచ్చునంటున్నారు. జోగి మస్తానయ్య. వక్తి ప్రకాశం. ఆదినారాయణరెడ్డికూడా టికెట్టు రాకపోవచ్చు. కావలి - వెంగళరావు శంకరరెడ్డి పేరేమి, అల్లూరు వరే; పి. పి. ఎం కు వదిలేయ్యడం జరిగింది.

ఇకపోతే, మంత్రి శ్రీనివాసులురెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి మిగిలారు వీరి ఇద్దరిలోనూ శ్రీనివాసులురెడ్డికి మాత్రం కోవూరు స్థానం ఖాయమంటున్నారు. రామనారాయణరెడ్డికీ రాబోయే మూడు నెలలపాటు మాటల పోట్లన్నంత అర్పితంగా చెప్పలేకున్నారు. నెల్లూరు స్థానానికి ఎన్ టి ఆర్ అభిమానసంఘం అధ్యక్షుడు రమేష్‌రెడ్డి అన్నను గట్టిగా పట్టుకొని, పట్టు వదలకున్నాడట. అనా కదకు రామనారాయణరెడ్డికే నెల్లూరు టికెట్ దక్కవచ్చు.

పాతవారికెవరికి ఇవ్వకపోతే, కొత్త వారు ఎవరన్నది ప్రశ్న. దీనికి ఎవరికి తోచినసమాధానం వారు చెప్పుకోవడం తప్ప 'అన్న' మనసులో ఏముందో ఎవరికీ తెలియదు. వెళ్ళేవల్లికి మాత్రం కత్తెర్ల టి. మునిరత్నం దాదాపు ఖాయమైపోయినట్లేనంటున్నారు. దుర్వూరు చంద్రశేఖరరెడ్డి ప్రయత్నం యింకా కొనసాగుతున్నట్లేవుంది; కానీ మునిరత్నంగారి పేరే ఎక్కువగా వినవస్తుంది. కావలికి డాక్టర్ ప్రభాకరనాయుడు తప్పదు అన్నారుకానీ. ఇప్పుడు ఆయనమీద ఎన్ టి ఆర్ కు మునుపటి సదభిప్రాయం లేదంటున్నారు. ఆయన కాకపోతే గొట్టిపాటి కొండపనాయుడు వున్నాడు అది నమ్మకంలేనిదే. కడకు డాక్టరుకే దక్కుతుందేమో!

ఆత్మకూరుకు బి. జె. పి. వెంకయ్య నాయుడ్ని తీసుకురావాలని తిరుపతినాయుడు గారి ప్రయత్నమట. బిజెపితో ఒప్పందం కుదిరితే, వెంకయ్యనాయుడు ఈ సారి జిల్లామువదిలి ఇతర జిల్లాలకు పోదలచు కొనకపోతే, ఆయనకు ఆత్మకూరు ఇవ్వవచ్చు. జనతాపార్టీతో ఒప్పందం కుదిరినా ఆత్మకూరు బి. వి. కొండయ్య ఇచ్చే అవకాశంలేదని; ఆమాట రామారావుగారే అన్నారని చెప్తున్నారు. పోతే గంగాధరం, వై. టి. నాయుడు వున్నారు. వీరంతా వెంకయ్యనాయుడు తర్వాతనే; ఇవన్నీ కాకపోతే డాక్టర్ వసుంధర అంటున్నారు.

గూడూరులో వెంకయ్యగారి ప్రయత్నం గడ్డకట్టక పోవచ్చు. లక్ష్మయ్యనాయుడు వంగరి తెలియదు. గంగాధర్‌కు ఆత్మకూరు కాకపోతే గూడూరు సూచిస్తారా! ఉదయగిరికూడా ఆనిశ్చయం గానే ఉంది.

వెంకటగిరి రాజాగారి కుమారుడు సాయిరామ్ యాచేంద్ర తరపున గట్టి ప్రయత్నం జరుగుతున్నట్టుంది. న్యాయవాది కుమారి గిరిజాకుమారికి అవకాశం వుంటుందనికూడా వినబడుతూంది. జిల్లాలో ఆడవాళ్ళకు కనీసం ఒక్కరికైనా ఇవ్వవచ్చునంటున్నారు. వారు గిరిజాకుమారి, డాక్టర్ వసుంధర కావచ్చునా అని సందేహిస్తున్నారు. ఐతే వీళ్ళెవరికీ సాయిరామ్ కున్నంత అవకాశం లేదు.

సూళ్ళూరుపేటకు సంగా ప్రకాశం అనే రెవెన్యూ ఉద్యోగి పేరు వినవస్తూంది. గూడూరు ఇంకా మసుగులోనే ఉంది.

మొత్తమ్మీద, తెలుగుదేశం అభ్యర్థుల విషయంలో అనిశ్చిత పరిస్థితి పార్టీ ముఖ్యుల్లోనే వుంది.

[మొదటి పేజీ తరువాయి]

మంత్రికి బెదిరికొట్టింది. భారతదేశం పార్టీని విమర్శిస్తూ 'ఈనాడు'లో సంపాదకీయాలు కార్టూన్లు ప్రచురించడం దాని ఫలితమేనని అంటున్నారు. అయితే వీరిద్దరిమధ్య ప్రస్తుత స్పర్థలు కేవలం తాత్కాలికమే కావచ్చు ఎక్కడో ఒకచోట ఏదో ఒక ప్రాతిపదికపైన తిరిగి కలుసుకునే అవకాశంవుంది. కొత్తవారికి టికెట్లను ఇవ్వటంలో అల్లుడు చంద్రబాబు నాయుడు, డాక్టర్ వెంకటేశ్వరరావు సలహాలను తప్పిస్తే మరెవరివలహాలను ముఖ్యమంత్రి పరిగణవిచ్చటంలేదని తెలిసింది. కొత్తవారికి టికెట్లు యిచ్చే విషయంలో ముఖ్యమంత్రి పూర్తిగా గూఢచారివర్గాలవారు యిచ్చిన నివేదికల మీద మాత్రమే ఆధారపడుతున్నారు. అట్టడుగువారు బలహీనవర్గాలవారు అంటూ బయటికి ఎంత ప్రేమ ఒలకబోసినప్పటికి టికెట్లను మాత్రం గెలిచే అభ్యర్థులకే ఇవ్వాలని ముఖ్యమంత్రి అనుకుంటున్నారు. రెడ్లకు టిక్కెట్లు యిస్తే గెలుస్తారని గత ఎన్నికలలో తెలంగాణాలో అన్ని జిల్లాలలో తెలుగుదేశం టిక్కెట్లను రెడ్డి అభ్యర్థులకు యిచ్చారు. ఇప్పుడు అదే విషయాన్ని కొంతవరకు వెనుకబడినవర్గాల నాయకులు రామారావువద్ద ప్రస్తావించి బి. సి. లు కాంగ్రెస్ ను వదలి తెలుగుదేశాన్ని సమర్థిస్తున్నందువల్ల గానవలసిన ఎన్నికల్లో తగుసంఖ్యలో టిక్కెట్లు ఇవ్వాలని కోరగా నేను అధికారంలోకి వచ్చిన తర్వాత మీకు చేయవలసినవన్నీ చేసిపెడతాను టిక్కెట్లను మాత్రం గెలిచే అభ్యర్థులకు యిస్తాను అని ఆయన చెప్పినట్లు తెలుస్తున్నది. అందువల్ల ఈసారికూడా రెడ్లకు టిక్కెట్లు పంపకంలో తమ్మవారికి రెడ్లకు అగ్రతాంబూలం వుండగలదని భావిస్తున్నారు.


మీ సర్టిఫికేట్లు, డాక్యుమెంట్లు బ్లూప్రింట్‌లు, వగైరాలను మీరు ఇచ్చినవెంటనే మా

**ఆటో జెరాక్స్‌నందు**

నిమిషానికి 30 కాపీలు తీసి ఇవ్వబడును

**ఆటో జెరాక్స్**

రాజాధిపేట ..... - నెల్లూరు

గ్రామ్సు: జెరాక్స్ ఫోన్: 3640



**సరిక్రొత్త డిజైనులలో**

అర్గండి, కోట, లేపాక్షి, చందేరి, టెరీ కాట్ వచ్చియున్నవి.

**మఫత్‌లాల్ షో రూమ్**

ట్రంకురోడ్డు - నెల్లూరు



## For Sale

WESTREX PROJECTOR

35 MM WITH





Silicon Rectifier
Aplifier
Plastic Screen
SOUND BOX
with H. F. Unit
Speakers
in Good Running
Condition

Contaet :

K. Balakrishna Reddy
B. Sudhakara Reddy
REBALA (Via) Buchi
Kovur Tq. Nellore Dist.



## వేరుశనగ రైతులకు

దాలా పొలాల్లో ఆకుపురుగు; లద్దెపురుగు ఆశించి వున్నది వెంటనే

నోసిల్ వారి

# రిప్‌కార్డ్

ఎకరాకు 200-250 మి.లీ. మందు 100 లీటర్ల నీటితో కలిపి పిచికారిచేసి మీ పైరును తెగుళ్ళనుండి కాపాడండి

'రిప్‌కార్డ్' పై తెగుళ్ళకు అతి శక్తివంతమైన మందు

నోసిల్-మఫత్‌లాల్ షెల్ కంపెనీ





చతుష్షష్టి కళలలో మకుటాయమానం

కూచిపూడి నృత్యం

చవులూరించే వంటకాలలో శిఖరాయమానం

తెలుగింటి భోజనం

సాంప్రదాయం, రుచి, శుచి కలగలిపిన శాకాహార - మాంసాహార భోజనం అందిస్తాం రండి. మా ఆతిథ్యం స్వీకరించండి.

**స్వప్న రెస్టారెంట్**

(దక్షిణభారతనాన్-వెజిటేరియన్ ఏ.సి.)

శ్రీ బృందావన్ హోటల్ ఆవరణలో, నాంపల్లి స్టేషన్ రోడ్. హైదరాబాద్. ఫోన్: 220820, 221216


Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A. P.)